# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 28-04-2016**

టిఎస్ ఆర్టీసి చైర్మన్ గా నియమితులైన రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, నాగార్జునసాగర్ బుద్ధవనం ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ గా నియమితులైన మల్లేపల్లి లక్ష్మయ్య గురువారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారిని సిఎం అభినందించారు. కొత్త బాధ్యతలను విజయవంతంగా నిర్వహించగలరని సిఎం వారిపట్ల ఆశాభావం వ్యక్తం చేశారు.

కాగా, టిఎస్ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, తెలంగాణ డ్రింకింగ్ వాటర్ సప్లయ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్ రెడ్డి, తెలంగాణ అధికార భాషా సంఘం అధ్యక్షుడు దేవులపల్లి ప్రభాకర్ రావు, బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్ మల్లేపల్లి లక్ష్మయ్య శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరిస్తారు. సోమారపు సత్యనారాయణ మధ్యాహ్నం 3.30 గంటలకు ఆర్టీసీ భవన్ లో, మల్లేపల్లి లక్ష్మయ్య ఉదయం 11.30 గంటలకు టూరిజం ప్లాజాలో, ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రావు ఉదయం 10 గంటలకు సెక్రటేరియట్ లో విధుల్లో చేరుతారు.

**సిపిఆర్ఓ టు సిఎం**